## తమ్మినేని సరోజిని కి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాళి



**శుభోదయ డైనమిక్ న్యూస్,** కోదాడ తమ్మర గ్రామానికి చెందిన తమ్మినేని హనుమంతరావు మాతృమూర్తి తమ్మినేని సరోజిని దశదినకర్మ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైస్ మిల్లర్ల అక్రమాలపై కఠిన చర్యలు

**శుభోదయ డైనమిక్, కోదాడ** కస్టమ్ మిల్లింగ్ రైస్ (జవీ=) వ్యవస్థలో పూర్తి పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిఫాల్టర్ రైస్ మిల్లర్లను గుర్తించేందుకు ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ అమలు చేస్తామని, ప్రభుత్వ ధాన్యం మళ్లింపు, బకాయిల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని నీటిపారుదల, ఆహార భద్రత, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి బియ్యం గింజకు లెక్క చెప్పాల్సిందేనని స్పష్టం చేస్తూ, రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు..

## నూతన పట్టు వస్త్రాలంకరణవేడుకల్లో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 5** మోతే మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నరేష్ నాగలక్ష్మి గార్ల కుమారుడు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నంద్యాల అరుణమ్మ. మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు యొక్క కార్యక్రమంలో మండల నాయకులు మేకల గురు కృష్ణ. గ్రామ శాఖ అధ్యక్షులు వాసంశెట్టి సైదులు. గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో 'సైబర్ జాగురుక్ దివస్' నిర్వహణ

### పిన్నకిల్ హైస్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



**శుభోదయ డైనమిక్** , నేరేడుచర్ల నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక పిన్నకిల్ హైస్కూల్‌లో బుధవారం 'సైబర్ జాగురుక్ దివస్' (జఎవతీ జీఘ్రుత్రతీశీశీస్ఘ ణఅఘుం) కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొని డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, అనుమానాస్పద సందేశాలు లేదా లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకుని కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 2026-27 బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌కు ఆమోదం కోసం మండల స్థాయి సమావేశం



**శుభోదయ డైనమిక్ ,నేరేడుచర్ల** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాల మేరకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (ధీణూ) రూపకల్పన, చర్చ మరియు ఆమోదం కోసం గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ సోమా సుందర్ రెడ్డీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో నాగరాజు , వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాల అభివృద్ధికి సంబంధించిన టైడ్, అన్‌టైడ్ నిధులతో చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రతిపాదనలను సంబంధిత అధికారుల నుంచి స్వీకరించి, వాటిని బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో పొందుపరిచే అంశంపై నిర్ణయాలు తీసుకున్నారు. అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో అమలు చేసి గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సమావేశంలో అధికారులు సూచించారు.

## విద్యార్థులతో సైబర్ అవగాహన ర్యాలీ నిర్వహించిన ఎస్సై బి. లచ్చి రెడ్డి




శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే ఆగస్టు 5 మోతె: మోతె మండల కేంద్రంలో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మోతె ఎస్సై బి. లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎంఆర్వో కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగింది. ర్యాలీ అనంతరం ఎస్సై బి. లచ్చి రెడ్డి మాట్లాడుతూ, అపరిచితులు పంపే లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది ఏఎస్ఐ మల్లయ్య. హెడ్ కానిస్టేబుల్స్ కోటేశ్వరరావు. నాగయ్య. గోవర్ధన చారి. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు




**శుభోదయ డైనమిక్** న్యూస్ మోతే ఆగస్టు 5 మోతే మండలం సిరికొండ గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాం లో అన్న ప్రసరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి. అంగన్వాడి టీచర్స్ సుజిత. రసిక. ఉష. సావిత్రి గ్రామ ప్రజలు గర్భిణీ బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు




**గజ్వేల్, శుభోదయ డైనమిక్** జగదేవపూర్ మండలం బీ.జీ. వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ఆధ్వర్యంలో నెలరోజులుగా నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. మారి సంస్థ, ఆర్‌సెటీ (=ాజు×) సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. మారి సంస్థ మేనేజర్ రావుల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి గురువారం సిద్దిపేటలో పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ మహిళలు ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌సెటీ డైరెక్టర్ గేమ్ నాయక్, ట్రైనర్ పద్మ, గ్రామ పెద్దలు, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## తండు రామచంద్రయ్య గౌడ్‌కు ఘన నివాళి



**శుభోదయ డైనమిక్ ,** హుజూర్‌నగర్ హుజూర్‌నగర్‌కు చెందిన తండు వెంకన్న గౌడ్ తండ్రి దివంగత తండు రామచంద్రయ్య గౌడ్ పార్థివదేహానికి మాజీ గౌడ సొసైటీ అధ్యక్షుడు, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో షేక్ సైదా, వల్లపుదాసు సైదులు, వల్లపుదాసు రమేష్ గౌడ్, తండు వీరయ్య గౌడ్, పాలకూరి లాలూ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, గీత కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు. దివంగత రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు

## త్వరగా సమావేశం ఏర్పాటు చేయండి

పెద్దగా తేడా రాదని జల్‌శక్తి మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. తుమ్మిడిహెట్టి అంశంపై మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్‌శక్తికి పంపిన లేఖ విషయాన్ని రేవంత్‌రెడ్డి ఆ శాఖ మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా ఉండదని సీడబ్ల్యూపీఆర్ఎస్? అధ్యయనం స్పష్టం చేసినట్లు తెలిపారు. ముంపులో కూడా 50 శాతం నదీ గర్భంలోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు వివరించారు. 148 మీటర్ల

## కాగిత రామచంద్రపురంలో లేబర్ కార్డుల పంపిణీ



**నడిగూడెం, శుభోదయ డైనమిక్** నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య చిలక ఉష, బాణాల విమలమ్మ, తూముల శోభ, షేక్ మాలాన్ బికి లేబర్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లేబర్ కార్డు ద్వారా సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా, ఆడపిల్లల వివాహం, ప్రసూతికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య పరీక్షలు తదితర ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు మేకల నాగరాజు, షేక్ జానిమియా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తప్పుడు త్రోవలో ఆర్టీసీ వ్యవస్థ...!



**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి :.** సూర్యాపేట జిల్లా మఠంపల్లి : గతంలో జరిగినటువంటి ఆర్టీసీ రిక్రూట్మెంట్ వ్యవస్థలో, మధ్యలో తర్జనభర్జన జరుగుతుందని, బాధ్యతలు హోమ్ డిపార్ట్మెంట్ అప్పగించడం జరిగింది. దీంట్లో కూడా న్యాయంగా రిక్రూట్మెంట్ జరుగుతుంది అని చెప్పి సెలెక్ట్ చేయడం జరిగింది. కానీ దీంట్లో అనేక మంది నిజమే అని నమ్మి రిక్రూట్మెంట్లో పాల్గొనడం జరిగింది. దీనిలో ఎస్ఎస్సి పాస్ లైసెన్స్ ఎక్స్పీరియన్స్ బస్సు టెస్ట్ అన్ని వేయడం జరిగింది. దీనిలో చాలామందికి 92–93– 94 మార్కులు వచ్చినా ఉద్యోగం రాలేదు దీనిలో ఏదో చీటింగ్ జరిగిందని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిలో ఎక్స్పీరియన్స్ మరియు లైసెన్స్ రెన్యువల్ సర్వీస్ ఉన్న వ్యక్తులను తీసుకోకుండా యువకులను తీసుకున్నారు ఇది న్యాయబద్ధంగా జరగలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చివ్వెముల హైవే వద్ద కారు ఢీకొని 16 గొర్రెల మృతి



నడిగూడెం శుభోదయ డైనమిక్ వార్త సూర్యాపేట, ఆగస్టు 5: సూర్యాపేట జిల్లా చివ్వెముల హైవే సమీపంలో రోడ్డు దాటుతున్న గొర్రెల మందను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 16 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రమాదం అనంతరం కారును పోలీసులు స్వాధీనం చేసుకుని సూర్యాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, కేసు నమోదు విషయాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## మోతె పీహెచ్‌సీలో సురక్షిత ప్రసవం



మోతె, శుభోదయ డైనమిక్ మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నేరేడువాయి గ్రామానికి చెందిన గోసు నందిని (భర్త లింగయ్య) సురక్షితంగా ప్రసవించి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రసవం అనంతరం శిశువుకు తల్లిపాలు అందించడం ప్రారంభించడంతో పాటు జనన సమయంలో ఇవ్వాల్సిన జీరో డోస్ టీకా, విటమిన్‌--కే ఇంజెక్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రసవ సేవలు అందించిన వైద్యురాలు డా. వాణి శివప్రియ, పీహెచ్ఎన్, సూపర్వైజర్ సుకన్య, నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను అధికారులు అభినందించారు.

## రంగధాముని చెరువు పనుల పరిశీలన



**మేడ్చల్--మల్కాజిగిరి, ఆగస్టు 5 (శుభోదయ డైనమిక్):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి రంగధాముని చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. బతుకమ్మ, వినాయక చవితి నిమజ్జనాలకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు 10 ఎకరాల స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే ప్రతిపాదించగా, హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

-మొదటిపేజీ తరువాయి

అధికారులు మంగళవారం ఫిర్యాదు చేశారు. అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రాల కోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు కీలక అధికారుల సంతకాలను కూడా పలు కాలేజీ యాజమాన్యాలు ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించారు. గతంలో అగ్నిమాపక శాఖలో పనిచేసి బదిలీ అయిన ఉన్నతాధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ సంతకాలు కూడా ఫోర్జరీ జరిగినట్టు తేల్చారు. అయితే ఈ వ్యవహారంలో సూత్రధారులెవరు పాత్రదారులెవరు అనే కోణంలో పోలీసులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో 142 జూనియర్ కళాశాలలు ఫైర్ ఎన్‌వోసీలు సమర్పించాయి. అందులో 90 వరకు ఒరిజనల్?వి ఉండగా 52

